## క్లుప్తంగా

### మాలకొండారెడ్డికి నివాళులు



మాలకొండరెడ్డి భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న దద్దాల, ఇతర నేతలు

**పీసీపల్లి:** మండల పరిధిలోని లక్ష్మక్కపల్లికి చెందిన సీనియర్ నాయకుడు బద్దెల మాలకొండారెడ్డి భౌతికకాయానికి వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలకొండారెడ్డి మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈయన వెంట మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి, భాగ్యలక్ష్మి రెడ్డి, మూల రాజశేఖర్ రెడ్డి, పారిశ్రామికవేత్త రత్నారెడ్డి, మేకల మాల్యాద్రి యాదవ్, సేలం సుదర్శనం, కటికల వెంకట్ రత్నం, సైకిల్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, గొల్లిపోయిన శ్రీను, నరసింహ, గోపాలు, మల్లికార్జున, మాధవ పాల్గొన్నారు.

### హుండీ ఆదాయం రూ.6.18 లక్షలు



హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

**సింగరాయకొండ:** పురాణ ప్రసిద్ధి చెందిన పాత సింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో బుధవారం చేపట్టిన హుండీ లెక్కింపులో దేవస్థానానికి రూ.6,18,429 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి పి. కృష్ణవేణి తెలిపారు. 8 నెలల 17 రోజుల కాలానికి ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. కందుకూరు దేవదాయ ఇన్‌స్పెక్టర్ సత్యన్నారాయణ, ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట లక్ష్మీనరసింహాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

### పొగాకు కనిష్ట ధర కేజీ రూ.270

**కొండపి:** స్థానిక పొగాకు వేలం కేంద్రంలో నిర్వహించిన వేలంలో కనిష్ట ధర రూ.270 పలికిందని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. జువ్విగుంట గ్రామానికి చెందిన రైతులు వేలానికి 88 బేళ్లను తీసుకురాగా 74 బేళ్లను కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 14 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.270, సరాసరి ధర రూ.276.50 పలికింది. వేలంలో 8 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### నాణ్యమైన కందులకు మంచి ధర



పొలంబడిలో పాల్గొన్న ఏఓ యుగంధర్‌రెడ్డి

**జరుగుమల్లి(సింగరాయకొండ):** మేలైన వ్యవసాయ సాగు పద్ధతుల్లో పండించే కందులకు మంచి ధర లభిస్తుందని ఏఓ యుగంధర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. జరుగుమల్లి మండలం వర్దినేనివారిపాలెంలో బుధవారం పొలం బడిలో ఆయన పాల్గొన్నారు. మేలైన పద్ధతుల్లో సాగు చేసిన కందుల శాంపిల్స్ సేకరించి వాటిని ల్యాబ్‌కు పంపించి పురుగుమందుల శాతం ఏ స్థాయిలో ఉందో నిర్ధారిస్తామన్నారు. ఈ ప్రకారం నాణ్యమైన దిగుబడులకు మంచి ధర లభిస్తుందన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు సాయికుమార్, రైతులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

**టంగుటూరు:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు టంగుటూరు వాసవీ క్లబ్ పరీక్షా సామగ్రిని బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, స్కేళ్లు, పెన్నులు, పెన్సిళ్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో మెరిట్ సాధించిన ప్రతి ఒక్కరికీ రూ.1,116, మూడు రైస్ బ్యాగ్‌లు అందజేస్తామన్నారు. సింగరాయకొండ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు సుబ్బారావు పాఠశాలకు రూ. 10 వేల విలువైన ప్రింటర్‌ను బహూకరించారు. మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరావు, వాసవీ క్లబ్ అధ్యక్షుడు గొల్లా వెంకటేశ్వర్లు, సభ్యులు జీసీ గుప్తా, బైసాని వెంకటసుబ్బారావు, దుడ్డు మారుతి, తదితరులు పాల్గొన్నారు.

**పామూరు:** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ గుత్తి కొండలరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బయాలజీ ఉపాధ్యాయుడు డి.మధుసూదనరావు జ్ఞాపకార్థం ఆయన మిత్రబృందం తమ సొంతనిధులతో పరీక్షా సామగ్రిని సమకూర్చగా హెచ్ఎం, ఎస్ఎంసీ చైర్మన్ వాటిని విద్యార్థులకు అందజేశారు.



కొండపిలో కేక్ కట్ చేస్తున్న నేతలు



పొన్నలూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



పామూరులో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తున్న నేతలు

# వైఎస్సార్ సీపీ పేదల పార్టీ

**సింగరాయకొండ:** పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీనేనని, ఎవరిని మోసం చేసి లాక్కున్న పార్టీ కాదని కేవలం పార్టీ పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. స్థానిక కందుకూరు రోడ్డు సెంటర్‌లో బుధవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యువత, విద్యార్థులను మోసం చేస్తుంటే వారికి న్యాయం చేసేందుకు వారి పక్షాన నిలబడి పోరాడేందుకు యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సూపర్‌సిక్స్‌తో పాటు ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పిన నారా లోకేష్ మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే మొదటి సంతకం డీఎస్సీపై చేస్తామని హామీ ఇచ్చారని, కానీ అధికారంలోకి వచ్చి 9 నెలలు దాటినా ఇంత వరకు ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో దగా పడిన యువతకు, విద్యార్థులకు అండగా నిలిచి యువత పోరు ద్వారా ప్రభుత్వ మెడలు వంచి అమలుకు కృషి చేస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.4,600 కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. పార్టీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ సుల్తాన్, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు యనమల మాధవి, ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలీం, వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాదంశెట్టి గుప్తా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా కిరణ్‌కుమార్, యువజన విభాగం అధ్యక్షుడు మారంరెడ్డి గంగాధర్, పాలూరి శ్రీనివాసులరెడ్డి, షేక్ కరీం, సయ్యద్ ఆబిద్‌ఆలీ, రాపూరి ప్రభావతి, పోలమ్మ, షేక్ అల్లాబక్షు, గాలి బుజ్జి, కె.హనుమంతరావు, కుంచాల రవి, షేక్ మహమ్మద్‌బాషా, పెరికల సునీల్‌కుమార్, షేక్ అబ్దుల్లా, షేక్ అల్లా, చొప్పర వెంకన్న,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జరుగుమల్లిలో ఎంపీడీఓ కార్యాలయ ఆవరణ సెంటర్‌లో ఉన్న విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తిన మదనమనోహర్, పి. శ్రీనివాసులు, సర్పంచ్ కెపున్నారావు, ఉపసర్పంచ్ దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

**పొన్నలూరు:** వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహనికి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, ఐటీ వింగ్ యర్రా రామకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ అనుమోలు ప్రసాద్, కంచర్ల రవణయ్య, గడ్డం మాల్యాద్రి, మన్నెం రవణయ్య, గొర్రెపాటి మహేష్, దాసరి రవి, పెరుగు కోటేశ్వరరావు, గొల్లపూడి రవణయ్య, దగ్గుమాటి శ్రీను, కడియాల రవణయ్య, చేవూరి పద్మనాభరెడ్డి, మాదాల శ్రీను, కాటా మల్లికార్జునరావు, ఇడవలపాటి మాధవ, వరికూటి రామిరెడ్డి, చాగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, యర్రా గోపాల్, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**కొండపి:** వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీఎస్ మండల కన్వీనర్ గొట్టిపాటి మురళి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసమే వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందన్నారు. ఐదేళ్ల అధికారంలో బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షుడు ఆళ్ల శ్రీనివాసరెడ్డి, మండల సీనియర్ నాయకులు మండవ మాలకొండయ్య, బచ్చల కోటు, శేఖర్ రెడ్డి, రాయుడు, కోర్నెలు, బ్రహ్మయ్య, నజీర్, శ్రీను, చిన్న వసంత్ రావు, మధు, కోటి, శివరాం తదితరులు పాల్గొన్నారు.

**టంగుటూరు:** వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలను స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు చింతపల్లి హరిబాబు, బొట్ల రామారావు మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారన్నారు. కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను నిలువునా మోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పుట్టా వెంకటరావు, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, షేక్ నజీర్, కొమ్ము సురేంద్ర, దేవరపల్లి వరుణ్, దుగ్గిరాల పేర్రాజు, తక్కెలపాటి సుధాకర్, కసుకుర్తి నవీన్, పేరూరి కమలాకర్, సనగర కోటి, కె. దర్మేంద్ర, జిల్లా చంద్ర, సురేషు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**కనిగిరిరూరల్:** వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్, పార్టీ శ్రేణులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అలాగే దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ జెండా పేదలకు అండ అని పేర్కొన్నారు. 15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో వైఎస్సార్ సీపీ వెంట నడిచిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. 2029 ఎన్నికల్లో మళ్లీ జగనన్నను సీఎం చేసుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు మితికల గురవయ్య, సూరసాని మోహన్ రెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు గాయం బలరాంరెడ్డి, భువనగిరి వెంకటయ్య, కటికల వెంకట రత్నం, పార్టీ మండల అధ్యక్షులు యక్కంటి శ్రీను, ఓకేరెడ్డి, జి. బొర్రారెడ్డి, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పులి శాంతి, తమ్మినేని సుజాత, నాగమణి, వైస్ ఎంపీపీలు ధనుంజయ్, తిరుపతిరెడ్డి, ఎస్కే రహీం, ఆర్‌మాణిక్యరావు, గురుప్రసాద్, పల్నాటి భాస్కర్‌రెడ్డి, పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు డాక్టర్ రసూల్, ఆవుల కృష్ణారెడ్డి,మూలే గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, తూము కృష్ణారెడ్డి, స్వర్ణ ఏడుకొండలురెడ్డి, మహేంద్రారెడ్డి, ఎస్ మధుసూదన్‌రెడ్డి, సిద్ధారెడ్డి, వాకుమళ్ల రాజశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**పామూరు:** పేదల సంక్షేమంకోసమే వైఎస్సార్‌సీపీ ఆవిర్భవించిందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్యలు అన్నారు. వైఎస్సార్‌సీపీ 15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం కార్యకర్తల నడుమ కేక్‌నుకోసి పంచిపెట్టిన వారు మాట్లాడుతూ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో పథకాలను పేదలకు ఇచ్చి ఆదుకున్నారన్నారు. నేడు కూటమి ప్రభుత్వం పేదలను దగాచేసిందన్నారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఒంగోలు యువత పోరు కార్యక్రమానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, మెడబలిమి గురవయ్య, పాలేటి ప్రేమ్, ఎస్టీ సెల్ శ్రీరాం శ్రీను, బారాషరీఫ్, కె.రామసుబ్బారెడ్డి, తాతపూడి రాము, పోతల రమేష్, ఎంపీటీ నాయబ్, తాళ్ల నాగేశ్వరరావు, తుపాకుల అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సింగరాయకొండలో కేక్ కట్ చేస్తున్న డాక్టర్ ఆదిమూలపు సురేష్



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు



టంగుటూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



జరుగుమల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

# యువత పోరుకు తరలిన నేతలు

**కనిగిరిరూరల్:** వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన యువత పోరుకు కనిగిరి నుంచి యువత, విద్యార్థుల తల్లి దండ్రులు, నిరుద్యోగులు భారీగా తరలివెళ్లారు. పార్టీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఆరు మండలాల నుంచి తరలివచ్చిన పార్టీ శ్రేణులు స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వాహనాల్లో కదిలారు. రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, నియోజకవర్గ నేతలు పాల్గొన్నారు. తొలుత పట్టణంలో జరిగిన వాహన ర్యాలీలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, చైర్మన్ గఫార్, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పులి శాంతి, ఆవుల భాస్కర్‌రెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సూరసాని మోహన్‌రెడ్డి, తూము కృష్ణారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, డాక్టర్ రసూల్, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, మహేంద్రారెడ్డి, సిద్దారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, దమ్ము వెంకటయ్య, తమ్మినేని సుజాత, నాగమణి, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మాజీ ఎంపీపీలు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**వెలిగండ్ల,(కనిగిరి రూరల్):** యువత పోరు కార్యక్రమానికి వెలిగండ్ల మండలం నుంచి నిరుద్యోగులు, పార్టీ శ్రేణులు, తల్లి దండ్రులు భారీగా తరలివెళ్లారు. జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల వెంకటరెడ్డి, కటికల వెంకటరత్న, ఏటీఆర్, తాతపుడి సురేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

**సింగరాయకొండ:** యువత పోరు కార్యక్రమానికి మండలం నుంచి పార్టీ శ్రేణులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో ఒంగోలుకు భారీగా తరలి వెళ్లారు. పార్టీ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ సుల్తాన్, మహిళా విభాగం అధ్యక్షురాలు యనమల మాధవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చుక్కా కిరణ్‌కుమార్, పాలూరి శ్రీనివాసులరెడ్డి, రాపూరి ప్రభావతి, మాదాల శంకర్,షేక్ కరీం, షేక్ అల్లాభక్షు, షేక్ మహమ్మద్‌బాషా పాల్గొన్నారు.




పోరుబాట ర్యాలీలో కనిగిరి పార్టీ శ్రేణులు



పోరుబాటకు వెళ్తున్న వెలిగండ్ల పార్టీ శ్రేణులు



సింగరాయకొండ నుంచి తరలివెళ్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

### ఉత్తమ యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



ఆలకూరపాడులో గ్రేడింగ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

**టంగుటూరు:** రైతులు ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పొగాకు బోర్డు ఒంగోలు ప్రాంతీయ అధికారి లక్ష్మణరావు అన్నారు. స్థానిక వేలం కేంద్రం ఆధ్వర్యంలో 2024–25 పంట కాలానికి పొగాకు సాగులో ఆదర్శ గ్రామం ఆలకూరపాడులో బుధవారం ఉత్తమ యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు ప్రాంతీయ అధికారి లక్ష్మణరావు పొగాకు కంపెనీ ప్రతినిధులతో కలిసి క్షేత్ర మిత్ర బృందంగా ఏర్పడు వేలం కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో పర్యటించి పొగాకు తోటలను పరిశీలించి, రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకొని, సలహాలు సూచనలు అందించారు. అనంతరం ఆర్ఎం మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీల్లో బేళ్లు నిల్వ ఉంచుకునే వారు బోర్డు అధికారుల వద్ద అనుమతి తీసుకోవాలన్నారు. వేలం నిర్వహనాధికారి శ్రీనివాసరావు, ఐటీసీ శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు, జీపీఐ మేనేజర్ రవి, క్షేత్రాధికారి ఉపేంద్ర, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

### బెల్టుషాపు నిర్వాహకుడు అరెస్టు

**కనిగిరిరూరల్:** మండలంలోని యర్రబల్లిలో బెల్టుషాపును నిర్వహిస్తున్న కె.రమేష్‌ను బుధవారం పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి 19 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు ఎస్సై టి.శ్రీరాం తెలిపారు.

### పీఆర్‌సీ కమిషన్ ఏర్పాటు చేయాలి

**కనిగిరిరూరల్:** ప్రభుత్వం 12వ పీఆర్‌సీ కమిషన్‌ను ఏర్పాటు చేసి, ఐఆర్‌ను చెల్లించాలని పెన్షనర్స్ అసోసియేషన్ తాలుకా అధ్యక్షుడు తమ్మినేని పెద్దిరెడ్డి అన్నారు. స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో బుధవారం మాట్లాడారు. ప్రభుత్వం తక్షణం తాత్కలిక భృతి ప్రకటించాలని, పెన్షనర్స్ చెల్లించాల్సిన డీఆర్, పీఆర్‌సీ అరియర్స్, గత పీఆర్‌సీలో తగ్గించిన అడిషన్ క్వాంటం పునరుద్ధరించాలని, హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. సంఘ ప్రధాన కార్యదర్శి ఆర్ఎంవీఎల్ నరసింహారావు, నాయకులు పాల్గొన్నారు.

### కంది పంటను ప్రభుత్వానికి విక్రయించాలి

**కనిగిరిరూరల్:** రైతులు పండించిన కంది పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోళ్ల కేంద్రాల్లో విక్రయించుకోవాలని ఏఓ జోత్స్యాదేవి అన్నారు. మండలంలోని బల్లిపల్లి, చీర్లదిన్నె గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. అనంతరం ఏఓ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుకు కంది మద్దతు ధర క్వింటాకు రూ రూ 7,550 చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన అధికారి అంజలిబాయి, ఏఈఓలు, బీఏలు, వెంకట సుబ్బయ్య, హబీబ్, జిలానీ, పాల్గొన్నారు.

# రైతులు యాంత్రీకరణపై దృష్టి సారించాలి



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ వెంకటరమణ

**పామూరు:** వ్యవసాయంలో యాంత్రీకరణపై రైతులు దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయశాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని బొట్లగూడూరు, కంబాలదిన్నె ఆర్ఎస్‌కేల పరిధిలో పొలం పిలుస్తోందిలో ఏఓ కంచం రాధ ఆధ్వర్యంలో నిర్వహించారు. బొట్లగూడూరులో రైతు చుంచు మాల్యాద్రి కందిపంటలో పంటకోత ప్రయోగాన్ని తనిఖీచేసి దిగుబడి వివరాలు నమోదుచేశారు. మోపాడు రిజర్వాయర్ మాజీ చైర్మన్ ఎ.ప్రభాకర్‌చౌదరి, పలువురు రైతులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

**కొండపి:** పొగాకు పంటల నూతన వంగడాలపై క్షేత్ర దినోత్సవాన్ని బుధవారం బోర్డు పరిధిలోని ముప్పరాజుపాలెంలో వేలం నిర్వహణ అధికారి జి. సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిచంచారు. రైతులకు పొగాకు మార్కెట్ విషయాలు, కర్ణాటక మార్కెట్ పరిస్థితిని వివరించారు. ముందుగా ఏడాది నూతన వంగడం ఎఫ్‌సీఆర్ 15ను పరిశీలించి రైతు చంద్రశేకర్‌కు రూ.10 వేల ప్రోత్సాహక నగదు అందజేశారు. ఐటీసీ శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు, జీపీఐ మేనేజర్ రవి, ఫీల్డ్ ఆఫీసర్ సాగర్‌బాబు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

**హనుమంతునిపాడు:** రైతులంగా విధిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయాధికారి రమణ అన్నారు. మండలంలోని నందవనం, హనుమంతాపురం రైతు సేవా కేంద్రాల పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అనంతరం లింగంగుంట్ల, వేములపాడు, హనుమంతాపురం, నందననవం రైతు సేవా కేంద్రాల్లో ఈ పంట గ్రామసభలను

**పీసీపల్లి:** పంటలు సాగు చేసిన రైతులు విధిగా ఈ క్రాప్ చేయించుకోవాలని ఏడీఏ వెంకట రమణ అన్నారు. పీసీపల్లి, పెదయిర్లపాడు గ్రామాల్లో అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారి ప్రకాష్‌రావు, ఏఈఓ పుల్లయ్య, ఎంపీఈఓలు శ్రీను, మనోహర్ పాల్గొన్నారు.

### చెన్నారెడ్డి భౌతికకాయానికి నివాళి



చెన్నారెడ్డి భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ

**కనిగిరిరూరల్:** హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ యర్రంరెడ్డి నాగిరెడ్డి తండ్రి యర్రంరెడ్డి చెన్నారెడ్డి భౌతికకాయాన్ని బుధవారం వైఎస్సార్‌సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సందర్శించి నివాళులర్పించారు. చెన్నారెడ్డి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకుశాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. మున్సిపల్ చైర్మన్ గఫార్, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రమణారెడ్డి, కేవీ వెంకటేశ్వర్లు, సూరసాని మోహన్‌రెడ్డి, పార్టీ నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, పులి శ్రీను, జీ బొర్రారెడ్డి, కటికల వెంకట రత్నం, వాకుమళ్ల రాజశేఖరరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, మూలే రాజశేఖరరెడ్డి, పి అరుణోధర్, తదితరలున్నారు. తొలుత యర్రంరెడ్డి చెన్నారెడ్డి భౌతికకాయాన్ని మాజీ ఎమ్మెల్యేలు బుర్రా మధుసూదన్ యాదవ్, అన్నా రాంబాబు సందర్శించి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా నాయకుడు వై రవీంద్రబాబు, సయ్యద్ యాసీన్, పట్టణంలోని పలువురు ప్రముఖులు, చెన్నారెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.